01ATP09FF_01ATP09FF.qxd 09-11-2022 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 10 నవంబర్ 2022 పేజీలు : 04

విద్యుత్‌ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటాం

- విద్యుత్ శాఖ జిల్లా అధికారి సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.సురేంద్ర

ఇంజినీర్ ఎం.సురేంద్ర

అనంతపురం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోందని విద్యుత్ శాఖ జిల్లా అధికారి సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.సురేంద్ర చెప్పారు. రాష్ట్రంలో పెద్ద జిల్లా అయిన అనంతపురంలో విద్యుత్ సబ్ స్టేషన్లు 249 ఉన్నాయని, ఇంకా మూడు సబ్ స్టేషన్లు తమ జిల్లాకు రావాల్సి ఉన్నాయని, ఇవన్నీ సమకూరితో జిల్లాలో విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను కచ్చితంగా అంది స్తామని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదాలపై ఆయన స్పందిస్తూ జిల్లాలో పాతలైన్లు, ఏజ్‌ఓల్డ్ ఫోల్స్ ఉండి నాణ్యత తగ్గి పోయి కండక్టర్స్ పటుత్వం కోల్పోయి మనుషులు రాకపోకల సమయానికే తెగిపోవడం జరిగి ప్రమాదాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వంలోని చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్షన్ టీం గుర్తిస్తోందని వారు ఎక్కడైతే పాత ఇండక్టర్లు వాటి విషయం తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు తెలియజేస్తారని తెలిపారు. రూరల్ ఏరియాలలో కొందరు ఆకతాయిలు కండ´క్టర్స్ (పింగాని పరికరాలు) రాళ్లతో పగలగొడుతున్నారని, అవి అక్కడి కం డక్టర్స్ లూజు అయి స్పార్క్ డెవలప్ అయి తెగిపోవడం, వర్షాలు, ఉరు ములు, మెరుపుల వల్ల ఇన్సులేటర్స్ బరస్ట్ అయి బ్లాస్ట్ అయి ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాటి పట్ల గ్రామంలోని ప్రజలు కరెంటు సరఫరాలో అవ గాహన పెంచుకుని ఎప్పటికప్పుడు తమ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చాలా ప్రమాదాల్లో ప్రకృతి వైప రీత్యాలతోనే ప్రమా దాలు జరుగుతున్నాయని తమ శాఖ మానవ తప్పిదం లేకుండా అత్య ంత జాగ్రత్తగా డ్యూటీలో మెలగాలని తాము ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తు న్నా మని తెలిపారు. ఇప్పుడు ప్రమాదాలు జరిగిన స్థ లాలు, మొత్తం ఆరు డివిజన్లకు ఆరు మంది హెచ్ ఈ స్థాయి జనరల్ మేనేజర్లు అన్ని సబ్ స్టేష న్లను పనికి నిమిత్తమై మన జిల్లాలో పర్యటిస్తు న్నాయని యాక్షన్‌ప్లాన్ తయా రు చేసి 94 లక్షల నిధులతో బడ్జెట్ తయారు చేశామని, ప్రభుత్వం కూడా నిధు లను వేయడానికి సుముఖంగా ఉండి, ప్ర మా దాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవ డానికి తమకు అన్ని విధాలా సహకారం అందిస్తోందని ఆ యన పునరుద్ఘాటించారు. మన జిల్లాలో 1075 కెవి 11 ఫీడర్స్ ఉన్నా యని ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన 252 కెవి 11ఫీడర్స్‌ను ఇన్స్‌పెక్షన్ చేశా మని వాటిని నాలుగైదు రోజుల్లో ఎక్కడె క్కడైతే మరమ్మత్తులు అవసర ముందో గుర్తించి ఒక వారంలో మరమ్మత్తులు పూర్తి చేస్తామని, దీతో పాటు తమ సిబ్బందిని అన్ని ఫీడర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించినట్లు చెప్పారు. ఇక వ్యవసాయ కనెక్షన్ల విషయానికి వస్తే జిల్లాలో 5,726 వ్యవసాయ కనెక్షన్లకి రైతులు డబ్బులు కట్టి ఉన్నారని, ఇవి తక్షణమే రిలీజ్ చేసి రైతులకు కనెక్షన్స్ ఇస్తామని చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్లు, వైర్లు, సిద్ధంగా ఉన్నాయని, పోల్స్, వైర్లు లాగడానికి ట్రాన్స్ ఫార్మర్లు బిగిం చడానికి అనువైన అడ్డంకి లేని పంట పొలాల్లో వెంటనే బిగిస్తామని అరటి, వరి, మొక్కజొన్న లాంటిపంటలు వేసిన పొలాల్లో కొద్దిగా ఆల స్యమయ్యేగా ఉందని చెప్పారు. నవంబర్ నెలాఖరుకు వ్యవసాయ కనెక్షన్లు పూర్తి చే యాలనే లక్ష్యంతో తమ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.

నగరంలో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

- అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే సీఎం జగన్ సంకల్పం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, నవంబర్ 9 ప్రభాతవార్త

నగరంలోని అన్ని ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి తమప్రభుత్వం అత్యధికప్రాధాన్యత ఇస్తోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 30 డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ నరసింహులుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిమాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నగరంలోని అన్ని ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జరిగిందన్నారు. గత పాలకులు నగరాభివృద్ధిని విస్మరిస్తే.. మూడేళ్ల పాలనలోనే రూ.600 కోట్లు పైబడి నగరంలో అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా అర్హత ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెదాలన్నదే లక్ష్యంగా అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో లాగా ఏర్పాటు వాదం రాకూడదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. ప్రజా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరోమారి వైకాపాను అధికారంలోకి తీసుకొస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డితోపాటు పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ఇసుక కొరత తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

నాడు నేడు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

వారం రోజుల్లోగా జిల్లాలో ఇసుక కొరత తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. వర్షాల కారణంగా రీచుల్లో ఇసుక తవ్వుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వారం రోజుల్లో నీటిమట్టం తగ్గి ఇసుక తవ్వకాలకు అవకాశం ఏర్పడ నుందన్నారు. ఇసుక లభ్యత పెంచేందుకు మరో నాలుగు కొత్త రీచ్‌లకు పర్యవరణ అనుమతులు కోరామన్నారు. బుధవారం కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లిప్రభుత్వ భవనాల నిర్మాణాలు-మండల పరిషత్ పాఠశాల, ముదిగల్లు రోడ్లలోని అర్బన్ లే అవుట్, ముద్దినాయనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. బోరంపల్లిలోని ప్రభుత్వ భవనాల నిర్మాణం, హౌసింగ్ లే అవుట్‌లోని ఇళ్ల నిర్మాణాలను ఇసుక కొరత ఉందని అధికారులు తెలపగా వారం రోజుల్లోగా సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. పిల్లలకు పోషకాలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో నాడు-నేడు పనులను వేగవంతం చేయాలన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి : జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ కోరారు. బుధవారం ఉదయం పుట్టపర్తి మండల పరిధిలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్విప్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమీషన్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణను విడుదుల చేసిందని, ఓటరు జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తప్పుగా ఉన్న పేర్లు, చిరునామాలు తదితర విషయాలను సరవణ చేసేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. అలాగే నూతన ఓటరు నమోదుకు ఫారం -6, జాబితా నుండి పేరు తొలగింపుకు ఫారం-7, చిరునామా మార్పుకు ఫారం-8,ఒకే నియోజకవర్గంలో ఒక పోలింగ్ స్టేషన్ నుండి మరో పోలింగ్ స్టేషన్ మార్పు కొరకు ఫారం-8ఎను, ఫారం-6ఎను ఎన్ఆర్ఐలు కూడా ఉపయోగించవచ్చన్నారు. ఓటరు కార్డుకు అనుసంధానం కొరకు ఫారం-6బిను ఉపయగించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు సంక్షేమానికి, అభివృద్ధికి పునాది లాంటిదని, అర్హత కలిగిన వారందరూ ఓటరు నమోదు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియగా తెలియజేశారు. నియోజకవర్గ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బిఎల్ఓల ద్వారా ఓటు నమోదు, ఆధార్ లింకేజీ, ఆన్‌లైన్ ద్వారా www.ceoandhra.nic.in or Nvsp portal ద్వారా ఓటరు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ వివరించారు. జిల్లాలో సుమారు 20 లక్షల మంది జనాభాకలిగి ఉండగా, ఇందులో 13 లక్షల మంది ఓటర్లు నమోదైనట్లు గణాంకాలు తెలుపుతున్నాయని, ముఖ్యంగా యువత ఓటరు నమోదు కార్యక్రమంలో చైతన్యవంతంగా ఎదగాలని కోరారు. రాబోయే జనవరి మాసంలో జాతీయ ఓటరు దినోత్సవం నాటికి ఓటరు గుర్తింపు ఎపిక్ కార్డు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. వచ్చే అన్ని ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గత రెండు మాసాలుగా రూపొందించిన ఓటర్ల సవరణ జాబితాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, పుట్టపర్తి తహశీల్దార్ దేవేంద్రనాయక్, ఎన్నికల విభాగం తహశీల్దార్ నరసింహులు, స్పందన తహశీల్దార్ గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డా.సింథిల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, హెడ్‌ఓడి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థినీ విద్యార్థులు

ఉన్నం,ఉమా వర్గాల మధ్య భగ్గుమన్న వర్గ విభేదాలు

మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి

ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

- రాష్ట్ర నాయకత్వం ఎదుటే బాహాబాహిగా దిగిన తెలుగుతమ్ముల్లు

- స్పందించని అధిష్టానంపై తెలుగుతమ్ముళ్ల అసహనం

నియోజకవర్గ సమావేశంలో బాహాబాహికి దిగిన కళ్యాణదుర్గం తెలుగుతమ్ముళ్లు

కళ్యాణదుర్గం - ప్రభాతవార్త

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో ఇన్‌చారి జ్ఞ ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి వర్గాల మధ్య అధిపత్య పోరు తారస్థాయికి చేరుకోవడంతో బుధవారం జరిగిన నియోజకవర్గసమావేశం రసాభాసగా మారి, తెలుగుతమ్ముల్లు బాహాబాహికి దిదిన సంఘటన నియోజక ´ర్గంలోనే కాదు జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గమంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేదనే పేరుండే ది.అయితే ఎన్నడూలేని విధంగా తెలుగుదేశం పార్టీలో వర్గపోరు కాస్త పార్టీ పరువును బజారున పడేయడమే కాకుండా కుక్కలు చింపిన విస్తరిగా చేస్తూండ´టంతో అ పార్టీ కార్యకర్తల్లోనే అసహనం వ్యక్తం అవుతోంది. ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న మాదినేని ఉమామహేశ్వరనాయుడుకు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి వర్గానికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ ఏ పిలుపునిచ్చినా పోటీ కార్యక్రమాలతో నువ్వానేనా అనే రితీలో అధిపత్యం కోసం పోరు సాగుతూనే ఉంది. చాలా సందర్భాల్లో పార్టీ అధినాయకత్వం మందలించినా మార్పేమి రాకపోవడంతో పాటు అధిపత్యం కోసం పోరాటాలు సాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో మండల పార్టీ కార్యవర్గాలను ఎన్నుకునేందుకు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు పరిశీలకులుగా వచ్చిన మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి బి.టి.నాయుడుల సమక్షంలోనే నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబందించిన మండల కన్వీనర్లను ఎన్నుకునేందుకు, ఇరువర్గాల మధ్య సయోధ్య కూడా కుదిర్చేందుకు అనంతపురం పట్టణంలోని ప్రైవేటు కళ్యాణమండపంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.అయితే ఉన్నం వర్గం ఒక జాబితా, ఉమా వర్గం మరో జాబితా సిద్ధం చేసుకుని తమవారికి పదవులు కట్టబెట్టి, అధిపత్యాన్ని చాటుకునేందుకు ప్రయత్నాలు సాగడంతో ఏకాభిప్రాయం కుదరక వాదాపవాదులు చోటు చేసుకున్నాయి. అనంతరం ఉన్నం-ఉమా వర్గాల నాయకులు, కార్యకర్తల మధ్య మాటా మాటా పెరగడంతో ఇక తప్పదన్నట్లు బాహాబాహీకి దిగడంతో పాటు ఒక దశలో కుర్చీలు కూడా గాలిలోకి విసిరివేసి కయ్యానికి కాలు దువ్వారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు రాష్ట్ర పరిశీలకులు,నాయకులు ఎంత ప్రయత్నించినా వినేవారు లేకపోవడంతో అంతా రసాభాస అయింది.ఒక దశలో ఉమా వర్గం తమ వారికి సమావేశం నుండి బయటలకు తీసుకెళ్లేందుకు యత్నించారు. చివరకు పోలీ సులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇన్‌చార్జి ఉమామ´హేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమ ంతరాయచౌదరి వర్గానికి మధ్య ఉన్న వర్గబేధాలు అధిష్టానం దృష్టికి కూడా వెళ్లడంతో సాక్షాత్తు చంద్రబాబునాయుడే ఇన్‌చార్జితో ఉమామహేశ్వరనాయుడుతో సహా ప్రత్యర్థి వర్గంలో ముఖ్యమైన నాయకులు మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి, మోరేపల్లి మల్లికార్జున, కరణం రామ్మోహన్‌చౌదరిలను ప్రత్యేకంగా అహ్వానించి వన్ టు వన్ చర్చలు జరిపారు. అధినేత చర్చలు జరపడటంతో కార్యకర్తలు ఎంతో అశగా అధినేత నిర్ణయం కోసం ఎదురు చూసారు. అయితే అధినేత చర్యలు తీసుకోకపోవడంతో నాయకుల మధ్య వర్గపోరు ముగిసిపోలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అమీతుమీ తేలు చ్చకుందామని మండల కన్వీనర్ల ఎంపిక వేదికను అధిపత్యం చాటుకునేందుకు ఉపయోగించుకున్నారు. ఇప్పటికైనా అధిషా ్టనం ఎలాంటి చర్యలు తీసుకుని పార్టీని చక్కదిద్దుతుందో వేచి చూడాలి మరి.

విద్యుత్ శాఖ తీరుపై అట్టుడికిన సర్వసభ్య సమావేశం

-వైకెపిలో 30 లక్షల అవినీతి ఆరోపణలు ఉన్నాయన్న జడ్పిటిసి

-సమావేశం సమాచారం ఇవ్వకపోవడంపై అలిగిన సర్పంచ్‌లు...క్షమాపణలు చెప్పిన ఎంపిడిఓ

సర్వసభ్య సమావేశం దృశ్యం

కొత్తచెరువు, నవంబర్ 09, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గాయత్రి అధ్యక్షతన ఎంపిడిఓ సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం విద్యుత్ శాఖ అధికారుల తీరుపై అట్టుడికింది. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ తీగలు వ్రేలుడుతున్న విషయాన్ని పలు పంచాయతీల సర్పంచ్ ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదని మండల కేంద్రమైన కొత్తచెరువుతో పాటు కనిశెట్టిపల్లి, బండ్లపల్లి, తిరుమలదేవరపల్లి గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు నిలదీశారు. అదే విధంగా తిరుమల దేవరపల్లి నందు మంచినీటి సరఫరా కోసం త్రవ్వించిన బోరు బావికి విద్యుత్ సరఫరా లేక నిరుపయోగంగా మారిందని, ఈ విషయమై గత సర్వ సభ్య సమావేశంలో ప్రస్తావించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని ఆ గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సదరు బోరుబావికి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గంగాదేవి మాట్లాడుతూ, వైకెపి స్వయంసహాయక సంఘాల యందు దాదాపుగా 30 లక్షల మేర అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని ఎంపిఎం నాగేంద్రను నిలదీశారు. దీనిపై స్పందించిన ఆయన త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసుకొని పూర్వాపరాలు పరిశీలించి నివేదికను అందిస్తామని తెలియజేశారు. అలాగే హౌసింగ్ ఎఇ రమణారెడ్డి మాట్లాడుతూ, త్వరలో ఇళ్ళ నిర్మాణాలు పూర్తయ్యేలా చేస్తామని తెలియజేశారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించాలని వైద్యశాఖ అధికారులు కోరారు. మండల వ్యవసాయ అధికారి నటరాజ్ మాట్లాడుతూ, మండలంలో 100శాతం ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేశామని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం రైతులకు బిందు, తుంపర సేద్య పరికరాలను సబ్సిడీతో అందిస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రబీ సీజన్‌లో విత్తనాల కొరకు ఆర్‌బికెలలో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, అవసరమైన రైతులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. కాగా, సర్వసభ్య సమావేశం జరుగుతున్నదని ఎంపిడిఓ సిద్ధా రెడ్డి సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అలిగిన పలువురు సర్పంచ్‌లు సమావేశాన్ని బాయ్‌కాట్ చేసే రీతిలో కార్యాలయం వెలుపలే నిలిచి పోయారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపిడిఓ సిద్ధారెడ్డి వారికి క్షమాపణలు చెబుతూ, ఒక మీద ఇలాంటి పొరపాట్లు జగరకుండా చూస్తామని బుజ్జగించారు. కాగా, ఎంపిడిఓ కార్యాలయం నుండి కనీసం పాత్రికేయులకు సైతం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఇవ్వకపోవడం గర్హనీయం. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి, వైస్ ఎంపిపిలు గంగరాజు, సరళ, సర్పంచ్‌లు అలివేలమ్మ, రత్నమ్మ, నరేంద్రరెడ్డి, కేశవరెడ్డి, ఎంపిటిసిలు సాంబశివారెడ్డి, ఆదిలక్ష్మమ్మలతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సిఎఫ్ఎంఎస్ నుండి కాకుండా పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లోకి నిధులు జమచేయాలి

ప్రభుత్వం సిఎఫ్ఎంఎస్ నుండి పంచాయతీలకు నిధులు చెల్లింస్తుండడంతో వచ్చే నిధులు 50 శాతం విద్యుత్ బకాయిలకు, మిగిలిన 50 శాతం క్లాప్ జీతాలకు వెళ్ళిపోతున్నందున పంచాయతీలలో ఎలాంటి మౌళిక సదుపాయాలు కల్పించ లేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే ప్రభుత్వం పంచాయతీ నిధులను సిఎఫ్ఎంఎస్ నుండి కాకుండా పిఎఫ్ఎంఎస్ నుండి నిధులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తమ సమస్య తీసుకెళ్ళి పరిష్కరించాలని ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పించారు.

జెసి ప్రభాకర్‌రెడ్డి తీరుపై ఐఎఎస్ అధికారుల సంఘం ఖండన

- కలెక్టర్‌ని బెదిరించే రీతిలో యత్నించడం సరికాదు - కలెక్టర్ తీరు అభినందనీయం

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

నవంబర్ 7, 2022న స్పందన సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ నాగలక్ష్మిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన బెదిరింపు ప్రవర్తన, అవమానకరమైన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ అధికారుల సంఘం తీవ్రంగాఖండిస్తోంది. అఖిల భారతస్థాయి అత్యంత కరి నమై, పారదర్శకమైన, విశ్వసనీయమైన ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడి న ఒక ఐఎఎస్ అధికారి పబ్లిక్ సరె ంట్ అని అసోషియేషన్ గుర్తుచేశారు. నాగ లక్ష్మి బాధ్యత గల, సమర్థవంతమైన అధికారిగా క్యాడర్‌లో పేరు పొందారు. ఐఎఎస్ అధికారి లేదా ఏదైనాప్రభుత్వ సేవకుడి చర్య/నిర్ణయానికి సంబం ధించి ఎవరైనా వ్యక్తికి ఫిర్యాదులుంటే, అతను/ఆమె ఉన్నత అధికారులకు లే దా తగిన సంస్థలకు ప్రాతినిధ్యం చేయవచ్చు. అందువ్లల ఒక ఐఎఎస్ అధికారికి లేదా మరే ఇతర ప్రభుత్వ ్వద్యోగికి వ్యతిరేకంగా బహిరంగంగా వా గ్వాదానికి దిగడం మంచిది కాదు. ప్రత్యేకించి అటువంటి పరిస్థితుల్లో సంయమనం పాటిం చడానికి వారి ప్రవర్తనా నియమాలకు కట్టుబడి ఉన్నప్పు డు, ఈ పరిస్థితిలో కలెక్టర్, జాయింట్‌కలెక్టర్ ప్రదర్శిం చిన సంయమనాన్ని ఆంధ్రప్రదేశ్ ఐఎఎస్ అధికా రుల సంఘం అభినందిస్తోంది. జిల్లాఉద్యోగులు తమక లెక్ట ర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు కృతనిశ్చయంతో మద్దతు ఇచ్చిన ందుకు ప్రశంసించారు. ఒక ఐఎఎస్ అధికారి లేదా ఏదై నా ప్రభుత్వ సేవకుడితో సంభాషణ సమయంలో సహృదయత, అలం కారాన్ని కొనాసగించ వచ్చని అసోషియేషన్ మరింత విజ్ఞప్తి చేసింది.

02ATP27_02ATP27.qxd 09-11-2022 PM 10:34 Page 1

ఘనంగా గజగౌరి ప్రతిష్ఠ

ఆలయంలో కొలువైన అమ్మవారు

బొమ్మనహాల్, నవంబర్ 9 ప్రభాత వార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ ఉంతకల్లు, బొమ్మనహాల్, సింగేపల్లి, గోనేహాల్, కొనగనహల్లి గ్రామాల్లో బుధవారం గౌరి అమ్మవారిని ఆయా ఆలయాలలో ప్రతిష్ఠించినట్లు గజగౌరి కమిటీ పెద్దలు తెలిపారు. అమ్మవారి ప్రతిమను ఆలయాల్లో ప్రతిష్ఠ చేసి అమ్మవారికి వడి బియ్యం, పసుపు కుంకుమ పారానితో అలంకరించి కొలువై ఉంచారు. పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరణ చేసి భక్తుల దర్శనార్థమై చేసారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారి దర్శనార్థమై ఆలయానికి తలరి వచ్చి ఆలయం వద్ద ప్రత్యేక భజన, గీతాలాపనలు ఏర్పాటు చేసిశారు.

అవార్డు గ్రహీతకు అభినందన

వైద్యాధికారి శ్రావణ్‌కుమార్‌ను అభినందిస్తున్న వైద్య సిబ్బంది

డి.హిరేహాళ్ నవంబరు 9 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రమణ్‌కుమార్‌కు కాయకల్ప, క్వాలిటీ పాటించినందుకు అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహితకు ఆ ఆసుపత్రి సిబ్బంది బుధవారం ఆసుపత్రిలో అభినందనసభ ఏర్పాటుచేసి అభినందనలు తెలిపి సన్మానించారు. వైద్యాధికారి మంగళవారం ఈ అవార్డు జిల్లా వైద్యాధికారి సమక్షంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ నాణ్యతాప్రమాణాలసంస్థ వారు 2019-2020 సంవత్సరంకు ఆసుపత్రి పరిశుభ్రత, నాణ్యతాప్రమాణాలు, ఆసుపత్రిసేవలు ఆదారంగా కాయకల్ప, క్వాలిటీ అంశాలకు సంబందించి వైద్యాధికారికి అవార్డు దక్కింది. ఈ అవార్డు సిబ్బంది కృషివల్లే తనకు దక్కిందని వైద్యాధికారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి అందరం సమిష్టగా విధులు నిర్వహించి తమ ఆసుపత్రిని మొదటి స్థానంలో నిలిపి మరిన్ని అవార్డులు వచ్చేలా పనిచేస్తామని ఆయన ఈసందర్భ:గా సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి నజ్‌నీన్, వైద్యసిబ్బంది రాజశేఖర్‌రెడ్డి, బాలభాస్కర్, ప్రతాప్, శాంతకుమారి, జ్ఞానేశ్వరీదేవి, శ్రావణి, చంద్రకళ, మల్లిక, గురునాథ్, తేజోవతి, జవహరి, అమృత, ప్రియ, ఫకృద్దీన్ పాల్గొన్నారు.

విహెచ్‌పి సభ్యత్వ నమోదు

సభ్యత్వనమోదు చేసుకుంటున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో విశ్వహిందూపరిషత్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సభ్యత్వ నమోదు కార్య క్ర మంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సంయో జక్నవీన్, జిల్లా హిత చింతక్ అభియాన్ ప్రముఖ్ నరేంద్రకుమార్‌లు సభ్యత్వ నమోదు కార్ య్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచారం కోసం విశ్వహిందూపరిషత్ నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. దేశ వ్యాప్తంగా మారుమూల గ్రామంలో కూడా విశ్వహిందూ పరిషత్ కార య్రమాలను నిర్వహించేందుకు అవసరమైన సభ్యులను ప్రస్తుతం నమోదు చేస్తున్నామన్నారు. ప్రస్తుత సమయంలో హిందూ ధర్మారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. హిందూధర్మ పరిరక్షణ కోసమే విశ్వహిందూపరిషత్ ఆవిర్భవించడం జరిగిందన్నారు. అందుకోసమే ప్రతి ఒక్కరు బాధ్యతగా హితచింతక్ గా చేరి హిందూ ధర్మరక్షణ కార్య ంలో భాగస్వాములు కావాలని కోరారు. బుధవారం మండల కేంద్రమైన లేపాక్షిలో విశ్వహిందూపరిషత్‌లో అంతర్భాగమైన హిందూ చింతక్ అభియాన్‌లో దాదాపు 100 మందిని సభ్యులుగా చేర్చడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిత చింతక్ ప్రఖండ అధ్యక్షులు హరీష్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు పరచండి

- చౌకదాన్యపు డిపోలలో గోనెసంచుల తూకంతో బియ్యం యివ్వడం అన్యాయం కదా- సమయపాలన పాటించండి

డిప్యూటి తాహిశిల్దార్ వద్ద సమస్యలపై చర్చిస్తున్న దృశ్యం

కుందుర్పి, నవంబర్,9, ప్రభాతవార్తః : సామాన్య ప్రజల బలహీనతలను అవకాశాంగా తీసుకొని డబ్బులు సంపాదించడమే ధ్యేయంగా వనిచేసే అధికారులు బదిలీ కావడం మంచిదని సమాచారం యివ్వలేని అధికారులు అపీసు నందుఏమి చేస్తున్నట్లు ? దేశవ్యాప్తంగా అమలౌతున్న ఆర్‌టిఐలో పిఐఒ ఏపిఐఒ అంటే తెలియని పరిసి ్థతిలలో వున్నారంటే దారణం అని ఆర్డీఐ మండల గౌరవ అధ్ య్షులు గోపాల్ అవేదన వ్యక్తపరిచారు. పార్లమెంటులో జరిగిన మార్పులు కలెక్టర్ మార్చలేదని కేవలం సమన్వయకర్తగా వ్యవహరిస్తారని జిల్లా కార్ య్దర్సులు శ్రీనివాసులు ఈరణ్ణ నాగభూషణ తదితరులు డిప్యూటి తాహిశిల్దార్ వద్ద చట్టంపై వివరణ యివ్వడం జరిగింది. మండల పరిదిలో 42 చౌకధాన్యపు డిపోలు వుండగా విఆర్‌ఓలు ఆర్‌ఐలు డిటి తాహిశిల్దార్ పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవన్నారు. డీలర్లు గోనెసంచులు తోతూకంవేసి కేజి బియ్యం దోచుతున్నారే ప్రభుత్వం కమీషన్, బియ్యంలో లాభం దాదాపు 15000 రు, చాలదా మలయనూర్‌లో చిల్లవ్యాపారం బియ్యంస్టోర్ ఒకే ఇంటిలో వుండవచ్చునా సంబదిత విఆర్‌ఓ చూడడంలేదా అని గోపాల్,శ్రీనివాసులు, ఈరణ్ణ,నాగభూషణ డిటి వద్ద అవేదన వ్యక్త పరిచారు. కుందుర్పి సహస్రా గ్యాస్ ఏజెన్సీలో సిలెండర్ రవాణా చార్జీలు అడిగే నాయకుడే లేడు రవాణాచార్జీలు గోడౌన్ నుండి 5కి,మీవరకు సిలెండర్‌కు ఉచితం డబ్బులు వసూలు చెయ్యరాదు 5 కి,మీ నుండి 15 కి,మీ లకు 20 రు, 15కిమీ నుండి అబవ్ 30 రు,పభుత్వ ఆదేశాలు వున్నవి ఏపి స్ట్రీట్ యల్‌పిజి ధరల పట్టిక సియస్‌డిటి గ్యాస్ కార్యాలయం వద్ద చూసారా ?అర్‌ఐ డిటి గ్రామాలలో సిలెండర్ డిలివరీ విచారించండి దాదాపుగా 80రు, వసూలు చేస్తూనారని వినియోగ దారులు వాపోతున్నారు వినియోగదారులు గ్యాస్‌బుక్ చేసినప్పుడు రవాణాచార్జీ లు కలిపికదా బుక్‌చేసేది మరలా ఏందుకు యివ్వాలి?అసలు సిలెండరులు తూకాల వెయ్యడంలేదని వినియోగదారులు వాపోతున్నారు. మార్పు రాని పక్షంలో కార్యాలయం వద్ద కార్యకర్తలతో దర్నా చేపట్టడం జరుగుతుంది అని ఆర్‌టిఐ మండల గౌరవ అధ్యక్షులు గోపల్ డిటితో పేర్కొన్నారు.

ఇంటిపన్ను చెల్లించాలంటూ కోర్టునోటీసులు పంపిన పంచాయతీ అధికారులు

బుక్కపట్నం, నవంబర్ 09, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నం మేజర్ గ్రామ పంచాయతీ నందు ఇంటి పన్ను చెల్లించని 140 మంది గృహ యజమానులకు ఇంటి పన్ను చెల్లించలేదని కోర్టు నోటీసులు పంపించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీ అధికారులు కోర్టు నోటీసులు ఇవ్వడం పట్ల ఆయా గృహాలయ యజమానులు నోరెళ్ళబెడుతున్నారు. పంచాయతీ యందు మౌళిక సదుపాయాలు అంతంత మాత్రంగానే కల్పిస్తున్న అధికారులు ఇంటి వద్దకు వచ్చి నోటీసులు ఇవ్వాలే కానీ, ఇలా కోర్టు ద్వారా నోటీసులు ఇవ్వడం ఏమిటని గృహ యజమానులు ప్రశ్నిస్తున్నారు.

క్రీడాకారులకు క్రమశిక్షణ-తనపై నమ్మకం,లక్ష్యం ఉండాలి

-జగనన్న క్రీడా సంబరాల్లో క్రికెట్టు జట్టు ఎంపిక

క్రికెట్ జట్టుకు ఎంపికైన కళ్యాణదుర్గం క్రీడాకారుల జట్టు

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా బుధవారం స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో క్రికెట్టు జట్టు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కో-అర్డినేటర్ కిరణ్‌చౌదరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా జ్ఞానభారతి విద్యాసంస్థల అధినేత రమేష్‌బాబు, జ్యోతిర్మయి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్, సామాజికసేవా అవార్డు గ్రహీత కిశోర్‌కుమార్,శ్రీ చైతన్య కరెస్పాండెంటు కొత్తపల్లి బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ క్రీడాకారులకు క్రమశిక్షణ, తనపై నమ్మకంతో పాటు లక్ష్యసాధనలో పట్టుదల ఉండాలని పేర్కొన్నారు. జగనన్న క్రీడా సంబరాల్లో పాల్గొనే కళ్యాణదుర్గం క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలని అకాంక్షించారు. అనంతరం క్రికెట్ క్రీడ కోసం అన్‌లైన్‌లో జగనన్న క్రీడాక్లబ్ యాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకున్న క్రికెట్ క్రీడాకారులకు నైపుణ్యాలను పరిశీలించి క్రీడాజట్టును ఎంపిక చేసారు. ఇందులో భాగంగా నియోజకవర్గజట్టులో ప్రవీణ్‌కుమార్, వినయ్, మహేష్, మోహన్‌కృష్ణ, శంకర్‌నారాయణ,హరినాథబాబు, వర్ధన్‌బాబు, రఘు, రాజు, ఇల్లు, కుళ్లాయిస్వామి, వీరేష్; శామ్యూల్, వసీవ అక్రమ్‌లను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో కోచ్ హరినాథ్‌రెడ్డి,వ్యాయామోపాధ్యాయులు మురళి, సురేష్, వరదరాజులు, రాజగోపాల్, ఫణి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ న్యాయ సేవా దినోత్సవం

జాతీయ న్యాయసేవా దినోత్సవంలో ప్రసంగిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి సుభాన్

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : పట్టణంలోని ఫస్ట్‌క్లాస్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అవరణలో జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో జూనియర్ సివిల్‌జడ్జి సుభాన్‌తో పాటు సీనియర్ న్యాయవాదులు కరణం తిప్పేస్వామి, దేవేంద్ర, కృష్ణమూర్తి, సరి ్కల్ ఇన్‌స్పెక్టర్లు తేజోమూర్తి, శ్రీనివాసులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల న్యాయసేవాధికారసంస్థ చైర్మన్, జడ్జి సుభాన్ మాట్లాడుతూ అవసరమైన కక్షిదారులకు న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయసేవలు అందించడంతో పాటు, ప్రజలకు వివిధ చట్టాలపై కూడా అవగాహన కల్పించేందుకు న్యాయసేవా సదస్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహించి రాజీమార్గంలో కేసులను పరిష్కరించేందుకు కూడా కృషి జరుగుతోందన్నారు. ప్రతి చిన్న విషయానికి కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా ప్రజలకు న్యాయ సేవా కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి జరుగుతోందన్నారు, న్యాయసేవాధికార సంస్థ ద్వారా న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక

ఎంపిక చేసిన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, నవంబర్ 09, ప్రభాతవార్త : జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ స్థాయి క్రీడా కారులను కొత్త చెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు చెన్నక్రిష్ణారెడ్డి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు వ్యాయామ ఉపాధ్యాయులు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ విభాగాలలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ జగన్నాథ్ రెడ్డి మరియు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ అంజన్నలు ముఖ్యఅతిథులుగా హాజరై అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారిని జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేసినట్లు తెలియజేశారు. కబడ్డీ, వాలీబాల్ నందు బాలురు, బాలికల క్రీడాకారులను వేరువేరుగా ఎంపిక చేయగా, క్రికెట్ పోటీలకు కేవలం బాలుర క్రీడాకారులను మాత్రమే ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, రామకృష్ణప్రసాద్, శివ, శివకుమార్, ప్రభాకర్, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కన్నతల్లి చేతిలో కసాయి తనయుడి హత్య

కన్నతల్లి చేతిలో హతమైన తనయుడు కురుబ భీమేష్

గుంతకల్లు, నవంబర్ 09 ప్రభాతవార్త : మద్యం కోసం డబ్బులివ్వాలంటూ అనునిత్యం కన్నతల్లిని వేధింపులకు పాల్పడుతున్న ఓ కసాయిగా మారిన తనయుడి ఆకృత్యాలను భరించలేక ఆ కన్నతల్లి చేతిలో హత్యకు గురైన సంఘటన బుధవారం తెల్లవారుజామున గుంతకల్లు పట్టణంలో చోటుచేసుకుంది. సదరు హత్యకు సంబందించి స్థానిక టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలమేరకు.. పాతగుంతకల్లు ప్రాంతంలోని ఆదర్శ నగర్‌లో నివాసముంటున్న కురుబ బేల్దారి నాగరాజు,జయమ్మలకు ఇరువురు సంతానం కురుబ భీమేష్, కురుబ సంగమేష్‌లు. ఆ తనయులలోని ప్రథమ తనయుడు భీమేష్ (25) చెడు తిరుగుళ్లతో మద్యంకు బానిసగా మారి ఇంటిలోని తల్లిని వేధిస్తూ డబ్బులను తీసుకెళ్లడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈక్రమంలోనే కడుపుతీతతో తన తనయుడు కోరిన వెంటనే సదరు తల్లి ఓ ద్విచక్రవాహనంను కొనుగోలు చేసి అప్పగించడం జరిగిందన్నారు. సదరు తనయుడు మద్యంకు తోడుగా వాహన ఇంధనంకు డబ్బులను డిమాండ్ చేస్తూ వేధింపులకు గురిచేస్తుండటం దినచర్యగా మారిందన్నారు. ఈక్రమంలో గత రాత్రి తన తల్లి పట్ల అనుచిత ప్రవర్తింపుతో దాడికి పాల్పడగా విసుగుచెందిన ఆ తల్లి తీవ్రమనోవేధనకు గురై తానే మృత్యువుగా మారి కత్తితో కడతేర్చిందన్నారు. తనయుడిని కడతేర్చిన వైనంను వీధిలో గుట్టుచప్పుడు కాకుండా ఇంటి నుండి అర్ధరాత్రి దాదాపు 2గంటల సమయంలో తన రెండవ తనయుడు సంగమేష్ సహకారంతో కాలువలో పడవేసేందుకు తమ ద్విచక్ర వాహనంలో మృతదేహాన్ని తరలించే యత్నం చేయసాగారు. కాగా రహదారిలో కుక్కలు మూకుమ్మడిగా అరవడంతో ఓ వ్యక్తి గట్టిగా కేక వేయగా వారు తమ ద్విచక్రవాహనంతో పాటు మృతదేహాన్ని మార్గమధ్యంలోనే పడవేసి పరారయ్యారన్నారు. దీంతో ఆనోట ఈనోట సదరు ప్రాంతంలో ఓ మృతదేహం పడిందన్న సమాచారం పోలీస్‌స్టేషన్‌కు అందగా తాము సంఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించామన్నారు. తమ పరిశీలనలో సదరు వాహనంపై ఆరా తీస్తూ కుటుంబ సభ్యులపై అనుమానం బలపడగా కన్న తల్లి తానే హత్య చేసినట్లు ఒప్పుకోవడం జరిగిందన్నారు. తదుపరి మృతదేహాన్ని శవపరీక్షలకు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణతో హత్యపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కాగా ప్రస్తుత హత్య సంఘటనలో నిందితులుగా ఉన్న తల్లి, తనయుడు ఇరువురు పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఓటు హక్కును వినియోగించుకోండి

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వరిగి, నవంబర్ 9 ప్రభాతవార్త : 17 సంవత్సరాలు నిండిన యువతీయువకులకు ముందస్తుగానే ఓటు హక్కు నమోదుకు అవకాశం వుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి తహశీల్దార్ లక్ష్మీనరసింహ తెలిపారు. బుధవారం కొడిగినహల్లిలోని ఎన్‌లైట్ డిగ్రీ కళాశాలలో విదా ్యర్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా ఓటు హక్కు దరఖాస్తుకు ఫారం-6ను విద్యార్థులకు అందించారు. ఓటు హక్కు ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులపై విద్యార్థులకు అధికారులకు వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

12న వాహనాల వేలం

హిందూపురం, నవంబర్ 9 ప్రభాతవార్త : అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు ఈ నెల 12వతేదీ శనివారం హిందూపురం సెబ్ పోలీసుస్టేషన్‌లో వేలం నిర్వహించనున్నట్లు సెబ్ సిఐ లక్ష్మీదుర్గయ్య తెలిపారు. ఇందులో 44 వాహనాలకు వేలం నిర్వహిస్తున్నామని వేలంలో పాల్గొనే వారు ఆధార్‌కార్డు జెరాక్స్‌తో రావాలని తెలిపారు.

క్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభం

మాట్లాడుతున్న కమీషనర్

హిందూపురం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త : నియోజకవర్గం స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను స్థానిక ఎంజిఎం వైద్యానంలో మున్సిపల్‌కమీషనర్ వెంకటేశ్వరరావు, చైర్‌పర్సన్ ఇంద్రజ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ రామాంజినేయులు, నియోజకవర్గం కో ఆర్డినేటర్ లోకనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పైలేరియాసిస్ (బోదకాలు) వ్యాధిపై అవగాహన

వైద్యపరీక్షల ద్వారా పైలేరియాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), నవంబర్ 09, ప్రభాతవార్త

పైలేరియాసిస్ (బోదకాలు) వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జగరాజుపల్లి నందు జిల్లా వైద్యాధికారి ఎస్.వి.కృష్ణారెడ్డి, జిల్లా మలేరియా అధికారి కుల్లాయప్పనాయక్ వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామ సర్పంచ్ లక్ష్మినరసమ్మతో కలసి గ్రామంలోని వీధులన్నీ పరిశీలించి ప్రజలకు బోదకాలు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రజలు విషజ్వరాలు, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలనిబోదకాలు వ్యాధి వ్యాపించు విధానం, నివారణ, వచ్చిన తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అంతేకాకుండా డ్రైడే, ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పోషక ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నాగరాజునాయక్, సిహెచ్‌ఓ నగేష్, పిహెచ్‌ఎం లలితాకుమారి, ఎఎంఓ లక్ష్మినాయక్, ఎస్ఇఓ రమణయ్య, సూపర్‌వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, నాగరత్నమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల ముందు బంకులు తొలగించాలి

పాఠశాలల ఎదుట అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులు

కొత్తచెరువు, నవంబర్ 09, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ముందు కొందరు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులను తొలగించాలని జడ్పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నక్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. పాఠశాలల ఎదుట వెల్డింగ్‌షాపులు, ఇతర వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పిల్లల చదువులకు ఆటంకం కలుగతోందని, సత్వరమే వాటిని ఖాళీ చేయించాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. అంతే కాకుండా సదరు వ్యాపార సముదాయాలకు విద్యుత్ కనెక్షన్ కూడా తొలగించాలని మండల ఇన్‌చార్జ్ విద్యుత్ అధికారి వెంకటేష్‌నాయక్‌ను కొరడం జరిగిందన్నారు. కాగా, వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు తమకు పై అధికారులు చెప్పారని, మీకు సంబంధం లేదంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై ఎదురుదాడికి దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు డోర్ నెంబర్ లేనిదే విద్యుత్ కనెక్షన్ ఇవ్వని విద్యుత్ అధికారులు, ఎలాంటి ఆధారం లేని వ్యాపార సముదాయాలకు విద్యుత్ కనెక్షన్‌ను ఎలా ఇచ్చారని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ధృవపత్రాలు పంపిణీ

బుక్కపట్నంరూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మయ్య

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం ప్రభాత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంబిటి ఇంటర్న్‌షిప్ ధృవపత్రాలను ఆ సంస్థ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా లలిత జవహారిలాల్(దక్షిణాఫ్రిక), ఎంజిలా డిక్సన్(స్కాట్లాండ్), షీనా (యు.కె.) లు పాల్గొని విద్యార్థులతో ముచ్చటించి ధృవపత్రాలు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య మాట్లాడుతూ, రెండవ ఇంటర్న్‌షిప్‌ను కూడా మంచి నైపుణ్యాలతో విద్యార్థులకు అందిస్తారని సూచించారు. ఐసిపి కో ఆర్డినేటర్ ఆర్.వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, అతిథులు గతంలో తమ విద్యార్థుకుల బ్యాగులు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కళాశాలలోని పేద విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు. మెంటార్స్‌గా వ్యవహరించిన దస్తగిరి, వెంకటకృష్ణయ్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, అధ్యాపకులు డాక్టర్‌సి.ఆదినారాయణ, ఓబయ్య, ఆనంద్, నాగేంద్ర, రాజశేఖర్, వెంకటేశులు, బోధనేతర సిబ్బంది రామాంజులు, శంకర, ఉదయ్, హరీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నా భర్తను చంపేశారు... నాకు న్యాయం చేయండి...

వివరాలు వెల్లడిస్తున్న బాధితురాలు

పుట్టపర్తి టౌన్, నవంబర్ 09, ప్రభాత వార్త : నా భర్తను చంపి చెరువులో పడేశారని, తనకు న్యాయం చేయాలని మృతుని భార్య బేబీదేవీ కోరారు. బుధవారం గణేష్ కూడలిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకురాళ్ళతో కలసి ఆమె విలేకరులతో మాట్లాడుతూ, పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామంలో నివాశిస్తున్న తన భర్త సోమశేఖర్ గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్నామన్నారు. గత మూడు నెలల క్రితం తన భర్త చెరువులో శవమై తేలాడని, అంతకు ముందురోజు శ్రీనివాస్ నాయక్ అనే వ్యక్తి వచ్చి తన భర్త చొక్కా పట్టుకొని ఈడ్చుకుంటూ వెళ్ళాడని, తన భర్తను ఎందుకు ఈడ్చుకువెళుతన్నామని అడుగగా, తనకు 800 అప్పు ఉన్నాడన్నారు. ఆ డబ్బు తాము ఇస్తామన్నా వదలలేదన్నారు. ఆ రోజు నుండి తన భర్త ఇంటికి రాలేదని, శ్రీనివాస్ నాయక్ ఇంటి దగ్గరకు వెళ్ళి తన భర్త ఎక్కడున్నాడని అడుగగా, తనకు తెలియదని సమాధానం ఇచ్చాడన్నారు. రెండు రోజుల తరువాత శ్రీనివాస్ నాయక్, సుధాకర్‌లు నీ భర్త చెరువులో పడి చనిపోయినట్లు తెలిపారన్నారు. తన భర్త శరీరంపై గాయాలు ఉన్నాయని అడుగగా, కాలుజారి చెరువులో పడిపోయి ఉంటాడని సమాధానం చెప్పాడన్నారు. పుట్టపర్తి రూరల్ పోలీసులకు తన భర్త సమాచారం అందించగా, తాము హిందూపురం గణేష్ నిమజ్జనంలో ఉన్నామని, శవాన్ని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళినట్లు తెలిపారన్నారు. ఆసుపత్రికి తీసుకెళ్ళిన తరువాత డాక్టర్ పోస్టు మార్టం నిర్వహించి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని తెలిపారన్నారు. గాయాలు ఉన్నాయని తాము వాదించగా, రిపోర్టును ల్యాబ్‌కు పంపుతామని, అక్కడి నుండి రావడానికి రెండు నెలలు పడుతుందన్నారు. అయినా ఇప్పటి వరకు పోలీసులు పోస్టుమార్టం రిపోర్టును తమకు అందజేయలేదని తెలిపారు. పోలీసులు వెంటనే స్పందించి శ్రీనివాసులు నాయక్, సుధాకర్‌లను వెంటనే అరెస్ట్ చేసి విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, పట్టణ జాయింట్ సెక్రెటరీ నూర్‌మహమ్మద్, మహిళా సమాఖ్య నాయకురాలు జయలక్ష్మి, మృతుని తల్లిదండ్రులు ఆంజనే

03ATP09_03ATP09.qxd 09-11-2022 PM 10:34 Page 1

మరో చారిత్రాత్మక పోరాటానికి నాంది పలుకుతున్న అనంత

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ సమగ్రాభివృద్ధికై మరో చారిత్రాత్మక పోరాటానికి, అనంతపురం వేదిక కాబోతోంది. ఈ నెల 11న అనంతపురం నగరంలో కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో అభివృద్ధి వికేంద్రీకరణ జెఏసి ఆధ్వర ంలోప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, కార్మిక కర్షక, యువజన మహిళ జర్నలిస్టు, సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకుని భవిష్యత్ కార్యచరణ నిర్వహిస్తు న్నట్లు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడానికి అనంతపురం ప్రజలు సిద్ధమవుతున్నారు. గతంలో పాలించిన పాలకుల దుష్టపన్నాగాలను చీల్చి చెండాడటనికి సన్నద్ధమవుతున్నారు. మేము సైతం ఆంధ్ర రాష్ట్రంలో భాగంగానే, సవతి తల్లి పిల్లలు కాదని, రాష్ట్రం నలుమూలల సమానంగా అభివృద్ధి జరగాలని, నిధులు, నియామకాలు అందరికీ సమానంగా పంచాలని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజాస్వామిక హక్కు అని నినదించడానికి తయారవుతున్నారు. పాలకులందరూ రాయల సీమ వాసులై, ఈ గడ్డమీద పుట్టి, ఈ గడ్డ మీద పెరిగి, ఇక్కడ నీరు తాగి, గాలి పీల్చి భోంచేసి తల్లిరొమ్మును గుద్దే, దుష్ట రాజ కీయాలు చేసి ఈ ప్రాంతాన్ని దిక్కులేని అనాథగా చేసిన వారికి భవిష్యత్తులో బుద్ధి చెప్పే పద్ధతుల్లో పోరాటం ఉండబోతోంది. ఇందులో కులం లేదు. . మతం లేదు.. ప్రాంతం లేదు.. అందరూ సమానమే. ఎవరైతే రాయలసీమ గాలి పీల్చారో వారే ఒక ప్రాంతమే అభివృద్ధి చెందాలనే సంకుచిత మనస్తత్వాలను చెండాడాలని అలాంటి వారికి ఈ ప్రాంతంలో బ్రతికే హక్కు లేదని నిర్ణయించ బో తున్నారు. రాబోయే కాలంలో అలాంటి రాజకీయాలకు ఘోరీ కట్టడానికి సిద్ధమవుతున్నారు. అందుకే వికేంద్రీకరణ వల్లనే ఏ ప్రాంతమైన అభివృద్ధి అవు తుందని, అసమానతలు ఉండవని, ఏర్పాటు వాదులు చచ్చిపోయి రా ష్ట్రం శాశ్వతంగా సమైక్యంగా ఉంటుందని, చాటి చెబుతాం. కుహనా రాజ కీయాల చెరబడదాం రండి కదలి రండి రౌండ్ టేబుల్ సమావేశం తారత మ్య బేదాలు లేకుండా పాల్గొందాం. భవిష్యత్తు కార్యచరణ నిర్ణయించుకుం దాం, కుట్ర రాజకీయాల గుండెల్లో నిద్రపోదాం.. మని కెవి.రమణ పేర్కొన్నారు.

కెవి.రమణ

కొగటం విజయభాస్కర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానం

అన్నదానం చేస్తున్న దృశ్యం

కేక్‌ను కట్ చేస్తున్న కొగటం విజయభాస్కర్‌రెడ్డి

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని సర్వజన ఆసుపత్రిలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి తన జన్మదినాన్ని జరుపుకున్నారు. ఆసుపత్రిలో రోగుల సహాయకుల మధ్యలో కేకు కట్ చేసి అక్కడున్నటువంటి రోగుల సహాయక ులకు అన్నవితరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి నిత ంయ ఎంతో మంది పేద ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారని అటువంటి వారికి తన జన్మదినం నాడు సాయిట్రస్టు ద్వారా ఆకలి తీర్చడం తనకు ఎంతో సంతోషం అని గత 14 సంవత్సరాలుగా ప్రతి రోజు నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సాయిట్రస్టుకు ఆయన అభినందనలు తెలిపారు. ఈనాటి నారాయణ సేవ కార్యక్రమా నికి వైఎస్ఆర్ సిపి నాయకులు అగిలే జనార్ధన్‌రెడ్డి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు సాయిట్రస్టు సభ్యులు నారాయణనాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బాసటగా వైఎస్ఆర్ భీమా - మేయర్ మహ్మద్ వసీం ఆదేశం

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

బాధితులకు నగదు అందిస్తున్న దృశ్యం

బాధితులకు బాసటగా వైఎస్ ఆర్ భీమా నిలుస్తోందని నగర మేయర్ మహ్మద్ వసీం ఆదేశించారు. నగరంలోని 37వ డివిజన్‌కు చెందిన కృష్ణ భగవాన్ మృతి చెందారు. మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా వర్తించడ ంతో తక్షణ సాయం కింద రూ.10వేలు నగర మేయర్ మహ్మద్ వసీం స్థానిక కార్పోరేటర్ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి బుధవారం బాధిత కుటుంబానికి అందించారు. మిగిలిన రూ.90వేలను త్వరలోనే బాధిత కుటుంబానికి అంది స్తామని భరోసా కల్పించారు. ఈసందర్భం గా మేయర్ మాట్లాడుతూ.. కుటుంబ పెద్ద మరణిస్తే వారి కుటుంబానికి అం డగా నిలవాలన్న వైఎస్ఆర్ భీమా పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్ సైఫుల్లా బేగ్, వైకాపా నాయకులు ఖాజాతోపాటు భీమా మిత్ర సచివాలయ సిబ్బంది పాల్గొ న్నారు.

జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు శ్రీసాయి విద్యానికేతన్ విద్యార్థిని ఎంపిక

వి.దేవీప్యసాయి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

నగరంలో అశోక్‌నగర్‌లో ఉన్న శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని వి.దేదీప్యసాయి ఈనెల 14 నుంచి 21 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో జరిగేజాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలికల విభాగంలో బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వై.రఘునాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ కె.పుల్లారెడ్డి, డైరెక్టర్ టి.రామకృష్ణరెడ్డి, పిఇటి పి.కేశవరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయాలి - ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్

నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ ఆర్ఐఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిజంచారు. అనంతరం ఆర్ఐఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ విద్యా సంస్థలు ప్రారంభమైదాదాపు ఐదు నెలలు కావొచ్చింది. ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం ఇంట ర్మీడియెట్ చదివేటువంటి విద్యార్థులకు కనీసం పాఠ్యపుస్తకాలు ఇవ్వక పోవ డం చాలా దురదృష్టకరమైన విషయం. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో సమూలమైన మార్పులు తెస్తామని చెబుతూ పెద్ద ఎత్తున రా ష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహారెడ్డి, గిరి బాబు, విజ య్, అశోక్, సందీప్‌రెడ్డి, కిరణ్, విద్యార్థులు, విద్యార్థి నాయ కులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా రామునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురాంజినేయులు

ఎస్.రాము నాయక్

పి.సురాంజనేయులు

అనంతపురం న్యూటౌన్, నవంబరన 9 ప్రభాతవార్త

నగరంలోని ఎస్సీ హాస్టల్ నెం:4లో బుధవారం ఎస్సీ హాస్టల్ వార్డెన్ల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎస్.రామునాయక్ (బికెఎస్ ఎస్సీ హాస్టల్ వార్డెన్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.సురాంజనేయులు (అనంతపురం ఎస్సీ నెం:2 హాస్టల్ వార్డెన్), కోశాధికారిగా బి.బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె.రామంజులరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా జి.జగన్నాథ్, ఏ.ఆర్. రాజేశ్వరి, సి.నాగరాజు, వై.నాగలక్ష్మి, కె.ఆదినారాయణ, ఆర్.సం జీవరాయుడు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా టి.గురుప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా ఆర్.వసంత, డి.నాగరాజు, టి.విజయకుమార్, పి.నాగార్జునరెడ్డి, పి.సునీత, నంద మోహన్‌రెడ్డి, స్టేట్ ఈసి మెంబర్స్‌గా డి.వాణి శైలాజ, యం.కాసు నాయక్, కె.అనిత, డి.శారద, ఎన్.ఈ శ్వరమ్మ, జిల్లా ఈసి మెంబర్స్ గా సి.ధనుం జయ, ఎస్.మహబూబ్ భాష, వి.సుగుణమ్మ, ప్రశాంతలక్ష్మిని ఏకగ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది. జిల్లా లోని ఎస్సీ హాస్టల్ వార్డెన్ల సమస్యలు పరిష్కారం కోసం, సంఘం బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తామని నూతన జిల్లా కార్యవర్గం తెలిపింది.

ప్రముఖ జాతీయ కవి జయంతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ జాతీయ కవి మహమ్మద్ ఇక్బాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంకమౌళి, హిందీ ఉపన్యాసకులు సోమశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అండర్-19 అట్రా-పోట్రా జిల్లా జట్టుకు క్రీడకారులు ఎంపిక

ఎంపికైన జట్టు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

అండర్-19 అట్రా-పోట్రా జిల్లా జట్టు ఎంపికను బుధవారం నగరంలోని పిల్లిగుండ్ల కాలనీ సెయింట్ ఆన్స్ స్కూల్ మైదానంలో నిర్వహించారు. జిల్లా అట్రా-పొట్రా అసోషియేషన్ కార్యదర్శి షేక్ షాహిదా, ప్రిన్సిపాల్ అనితా, పిఈటి రాజేష్, బెలుగుప్ప పిఈటి రామాంజినమ్మ, అట్రాపాట్రా అ ధ్యక్షులు చందన అన్వర్ బాషాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సి పాల్ మాట్లాడుతూ.. ఈ ఎంపిక ప్రక్రియ వారి పాఠశాల మైదానంలో నిర్వహించడం వల్ల వారు సంతోషం వ్యక్త పరిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వీరు విజయవాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఈనెల 12న జరిగే లోక్ అదాలత్‌లో అధిక కేసులు డిస్పోజల్ చేయించండి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, నవంబర్ 9 ప్రభాతవార్త

ఈ నెల 12న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమంలో అధిక కేసులు డిస్పోజల్ అయ్యేలాచూడాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశించారు. అనంతపుంర రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పోలీసు అధికారులతో ఇటీవల టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. డి.ఐ.జి సూచనల నేపథ్యంలో జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేస్తూ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ లోక్ అదాలత్‌లో కాంపౌండబుల్ కేసులు, ఇరు వర్గాల మధ్య సయోద్య కుదుర్చే అవకాశమున్న క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, న్యూసెన్స్ కేసులు, గుట్కా, శ్యాండ్ కేసులు పరిష్కారమయ్యే దిశగాచర్యలు చేపట్టాలని సూచించారు. ఏపిపిలు, పిపిలను సమన్వయం చేసుకుని అధిక కేసులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈనెల 11న మౌలానా అబ్దుల్ కలాం జయంతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

ఈ నెల 11వ తేదిన మైలానా అబుల్‌కలామ్ ఆజాద్ జయంతిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌లోని స్పందన మీటింగ్ హాల్‌లో ఉదయం 11 గంటలకు డా.అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ వేడుకలను ఘనం గాజరుపు కోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటామన్నారు. కనుక జిల్లాలో ప్రజా ప్రతిని ధులు, ముస్లిం మత పెద్దలు, ఆర్గనైజేషన్స్, జిల్లా అధికారులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలలో ఉద్యోగ మేళా

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆలమూరు, సనపరోడ్ అనంతపురంలో నవంబర్ 10న దేశాయ్ అగ్రిఫుడ్‌ప్రవేట్ లిమిటెడ్ గుజరాత్, ఇన్నోటర్ గ్రూపుకు చెందిన మిల్కస్ డెయిరీ సర్వీస్ ఎల్‌టిడి ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్స్, ట్రైనీ ఉద్యోగాల కొరకు ప్రాంగణ నియామకాలు నిర్వహించబడునని, బిఎస్సీ అగ్రికల్చర్, బిఎస్సీ హార్టికల్చర్, అగ్రికల్చర్ డిప్లమో, హార్టికల్చర్ డిప్లమో, ఎంఎస్సీ/ఎంబిఏ పూర్తి చేసిన వారు ఈ నియామకాలలో పాల్గొన వచ్చని ఆసక్తిగల అభ్యర్థులు నవంబర్ 10న శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాలకు తమ సర్టిఫికెట్స్ జిరాక్స్, రెజ్యూంతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కళశాల అసోషియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. వివరాలకు 9550082302కు సంప్రదించాలని తెలియజేశారు.

పిఎంజిఎస్ఐ పథకంపై సమావేశం

పాల్గొన్న ఎంపి తలారి రంగయ్య

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ కమిటీ సమావేశ భవనంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన (పిఎంజిఎస్ఐ) పథకంపై బుధవారం సమావేశం నిర్వహించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్‌కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పాల్గొన్నారు.

కంప చెట్లుతొలగింపుకు చర్యలు చేపట్టండి

ఎంపిపికి వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాప్తాడు, నవంబర్ 9 (ప్రభాతవార్త) రాప్తాడు మండలంలో ఆదర్శ పాఠశాల ఆవరణంలో కంపచెట్లు వేపుగా పెరిగా యని దీంతో విష సర్పాలు సంచరిస్తు న్నాయని ..దీంతో విద్యార్థులు భయాందోళనలకు గురి అవుతున్నాని వెంటనే కంప చెట్లు తొలగించి పాఠశాల ఆవరణం శుభ్రం చేయించాలని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు ఎంపిపి జయ లక్ష్మీ సత్య నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు.

రేపు కనకదాసు జయంతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 11వ తేదీ అనంతపురం జిల్లా స్థాయిలో కనకదాసు జయంతి వేడుకలను నిర్వహిస్తు న్నట్లు బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఖుష్బూ కొఠారి బుధవారం ఒకనప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాసు విగ్రహానికి పుష్పలాలంకరణ చేసి, తర్వాత 11 గంటలకు గుత్తి రోడ్డులో ఉన్న కనకదాసు కళ్యాణమండలంలో జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు ఆహ్వానితులేనన్నారు.

ఆ ఎమ్మెల్సీ అభ్యర్థికి మా మద్దతు లేదు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి చామల అనిల్‌కుమార్‌రెడ్డికి తాము మద్దతు ఇవ్వడం లేదని ఏపిపిఈటి, ఎస్ఏ (పిఈ) సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు డి.మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి కుమార్ రాజా, కోశాధికారి వేణుగోపాల్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.నాగరాజు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ సిరాజుద్దీన్, కడప జిల్లా అధ్యక్షులు మిద్దె ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సాజిద్, నిత్య ప్రభాకర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ అభిప్రాయం కోరకుండా, రాష్ట్ర శాఖ ఉపాధ్యాయ ఉద్యమాలతో సంబంధం లేని ఎమ్మెల్సీ అభ్యర్థి అనిల్‌కుమార్‌రెడ్డికి తమ మద్దతు ఉండబోదన్నారు. త్వరలోనే రాయలసీమ జిల్లాల కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేసుకొని మెజార్టీ నిర్ణయం మేరకు మా అభ్యర్థిని నిర్ణయిస్తామన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిభిరానికి భారీ స్పందన

- ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బెంగుళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి సహకారంతో

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బెంగుళూరుకుచెందిన శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో బుధవారం ఆత్మ కూరులో ఏర్పాటుచేసిన ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిభిరానికి భారీ స్పందన లభిచింది. జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైకాపా రాప్తాడు నియోజకవర్గ సీనియర్ నాయకుడు తోపుదుర్తిరాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకర కంటి ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షలు చేసి అవసం మైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామరన్నారు. బెంగుళూరుకు పోనురా ను ప్రయాణం కూడా ఆసుపత్రి వారే సమకూర్చుతారన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు హాజరైన వారికి కంటి పరీక్షలు చేశారు. దాదాపు 900 మంది దాకా రావడంతో శిభిరం కిటకిట లాడింది. వారిలో 486 మందికి కం టి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరందరినీ విడతల వారీగా బెంగుళూరుకు తీసుకెళ్లనున్నారు. 9, 10, 11, 12 తేదీల్లో ఎంపిక చేసిన వారిని తీసుకెళ్తామని ఆసుపత్రి యా జమాన్యం తెలిపింది. ఇంతటి అవకాశంకల్పించిన ఎమ్మెల్యే తోపుదుర్తి పకాష్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు అధికా రులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

రాజీవ్ కాలనీలో దెబ్బతిన్న బ్రిడ్జిలను బాగు చేయాలి - సీపీఎం నేతలు

వరదల ప్రాంతాల్లో పర్యటిస్తున్న సీపిఎం నాయకులు

అనంతపురం అర్బన్, నవంబర్ 9 ప్రభాతవార్త

నెల రోజుల క్రితం నగరంలో వచ్చిన వరదల వల్ల రాజీవ్ కాలనీ పంచాయితీ పరిధిలో ఉన్నప్రియాంక నగర్, అదే విధంగా భగత్‌సింగ్ కాలనీలో ఉన్న బ్రిడ్జిలు పాడైపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కావున అధికారులు, పాలకులు తక్షణమే బ్రిడ్జిలను బాగు చేయాలని సిపిఎం పార్టీ చేస్తున్న పాదయాత్ర బృందానికి ప్రజలు విన్నవిం చుకోవడం జరిగింది. వరద బాధజతులకు నష్ట పరిహారం చెల్లించాలని మూడవ రోజు రామయ్య కాలనీ నుంచి పాదయాత్ర ప్రారంభం జరిగింది. సీపీఎం ఒకటవ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సందర్శించడం జరిగింది. కాలనీ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ వరద బాధితులకు అందవలసిన బియ్య ము, సరుకులు, డబ్బులు అందలేదని కొందరు ప్రజలు బాధపడడం జరిగింది. ప్రభుత్వ ప్రకటించిన సహాయం 2వేలు ఏ విధంగానూ పనికిరాదని రామయ్య కాలనీలో ఉన్నటువంటి ప్రజలు తీవ్రంగానష్టపోయారని కావున ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసినది. నడిమి వంక చుట్టూ ఉన్న ప్ర హారీ గోడను నిర్మించాలని రామయ్య కాలనీలో వంకను కబ్జా చేసి పెద్ద ఎత్తు న కాంపౌండ్ కట్టిన వారికి శిచ్చబ డేలా చూసికాంపౌండ్ వాల్ తొలగిం చాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ పాదయాత్ర రామయ్య కాలనీ, భగతసింగ్ నగర్, ముత్యాల మ్మ కాలనీ, ప్రియాంక నగర్, బిజెపి కొట్టాలు, సత్యసాయికాలనీ, భగత్ సింగ్‌నగర్, ముత్యాలమ్మ కాలనీ, ప్రియాంక నగర్, బిజెపి కొట్టాలు, సత్యసాయి కాలనీ, శ్రీశ్రీనగర్ దాకా పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ సిపిఎం కన్వీనర్ డి.బాబు, ఉపసర్పంచు మసూద్, ఎంపిటిసి డి.రామిజా, సిపిఎం వార్డు మెంబర్ రసూల్ బి కెవిపిఎస్ నాయకులు డేవిడ్, గణనాయక్ కా ర్యదర్శి దేవరాజు, మంజు, నారి ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్, సిపియం పార్టీ జిల్లా నాయకులు వెంకట నారాయణ, ఆవాజ్ నగర కార్యదర్శి వలి, సిపియమ్ పార్టీ నగర నాయకులు ప్రకాష్, ప్రసాద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 27, 28, 29 తేదీల్లో అనంత బాలోత్సవాలు

- అనంత బాలోత్సవ కమిటీ అధ్యక్షులు షమీమ్ షఫీవుల్లా

బాలోత్సవ కార్యక్రమం బ్యానర్‌ను చూపుతున్న దృశ్యం

అనంతపురం అర్బన్, నవంబర్ 9 ప్రభాతవార్త

అనంత బాలోత్సవంకమిటీ ఆధ్వర్యంలో 2023 జనవరి 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్న తృతీయ అనంత బాలోత్సవంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వజియవంతం చేయాలని అనంత బాలోత్సవం నిర్వహక కమిటీ గౌరవాధ్యక్షులు షమీమ్ షఫీవుల్లా పిలుపు నిచ్చారు. బుధ వారం క్రిసెంట్ స్కూల్ సమావేశ మందిరంలో కమిటీ సభ్యులు వి.సావిత్రి, శ్రీనివాసరావు, లింగమయ్య తదితరులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనంత బాలోత్సవం జిల్లా విద్యార్తుల హృదయాల్లో ప్రత్యేకతను పోషిస్తోందన్నారు. నిత్యం చదువులు, మార్కులు వేటలో సతమతమయ్యే విద్యార్థులకు తమలో దాగి ఉన్న సృజ నాత్మకత, కళానైపుణ్యత, సామాజిక సృజన వంటివి ప్రదర్శించడానికి అనంత బాలోత్సవం చక్కటివేదికగానిలిచిందన్నారు. ప్రతి యేటా నిర్వహిం చుకునే వారమని, కరోనా కారణంగా రెండు సంవత్స రాలుగా బాలోత్సవం నిర్వహిం చలేక పోయామన్నారు. మరలా విద్యార్థుల్లో చైతన్యం పెంపొందిం చేదుకు జనవరిలో పిల్లల పండుగను తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత బాలోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు రాజేశ్వరి, రామాంజి నమ్మ, చంద్రిక, అరుణమ్మ, సురేష్, రాము, పరమేష్, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

పిల్లల చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మీ సత్యనారాయణరెడ్డి

క్రీడా సంబరాల్లో ఎంపిపి

రాప్తాడు, నవంబర్ 9 ప్రభాతవార్త)

రాప్తాడు మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జగ నన్న క్రీడా సంబరాలు నిర్వ హించిన జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిం చిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మీసత్య నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిల్ల భవిష్యత్ మెరుగుపడాలని దృష్టిలో ఉంచుకుని వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించారన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిల్లలు పాఠశాలకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మం డలానికి నియోజక వర్గానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియ జే శారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గాభివృద్ధి కోం కృషి చేస్తున్నారన్

చేసిన మంచి పనులు జనగన్నను గెలిపిస్తాయి

- మత్స్యకారుల ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త

చేసిన మంచి పనులు వైఎస్ జగనన్నను గెలిపిస్తాయని ఎమ్మెల్యే జొన్న లగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం శింగనమల మండల కేంద్రంలో తహశీ ల్దారు కార్యాలయం నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలకు మంచి చేస్తే అది మన జగనన్నను గెలిపిస్తు ందని ప్రజల మధ్యలో ఇలాప్రజా ప్రతినిధులు ఉండటం తెలుగు దేశం పార్టీ పరిపాలనలో చూశారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రావడం, హడావుడి చేయడం, ఓట్లు అడగడం, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం అంతే. మళ్లీ ఐదేళ్ల వరకు మొకం కూడా చూపించే వారు కాదని ఆమె అన్నారు. కానీజగనన్న పరిపాలనలో గెలిచిన ఎమ్మెల్యేలందరూ నిత్యం ప్రజలవ ధ్యలోనే ఉండటం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో లబ్దిదారులు మర్తాడు పర్వీన్‌కు జగనన్న రాసిన లేఖను ఎమ్మెల్యే చూపించా రు. ఈ మూడున్నరేళ్లలో ఆ కుటుంబానికి వైఎస్ఆర్ భీమా ద్వారా 50వేలు, వైఎస్ఆర్ చేయూత ద్వారా 18750, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 64250, జగనన్న అమ్మఒడి ద్వారా 42వేలు మొత్తం 6,43,750 లబ్ది చేకూరిందని వివరించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ భీమా ద్వారా 5లలు అందడం సంతోషంగాఉందన్నారు. గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్ర మం ద్వారా తమ సమస్యలను నేరుగా ఎమ్మె ల్యేకే తెలియ జేసే అవకాశం రావడం సంతో షంగా ఉందన్నారు. అనంతరం మత్స్యకారుల వీధి లో ఆమె మత్స్యకారులతో మా ట్లాడుతూ .. మత్స్యకారుల ఆ నందం నేడు చూస్తుంటే ఎం తో సంతోషంగా ఉందని, గత ంలో వీరు బ్రతుకు తెరువు కోస ం గ్రామం వదలి ఇతర జిల్లాల కు, రాష్ట్రాలకు వలసలు వెళ్లే వారని, జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగ నమ లనిండు కుండలా ఉండటంతో వారు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. శింగ నమల చెరువు లోకలైజేషన్ చేయడంతో వారు ఇక ఎప్పటికీ ధీమాగా ఉండ వచ్చని, దాదాపు 300 కుటుంబాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లోకలైజేషన్ చేయడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నా యని, ఎటువంటి దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాల్లో జ మా చేయడం వల్ల ఎటువంటి అవినీతికి ఆస్కారం లేదన్నారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, ఎంపిడిఓ నిర్మలా కుమారి, వైస్ ఎంపిపి విజయ, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, గ్రామ సర్పంచు నాగము నెమ్మ, ఎంపిటిసి ఉమా, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

- ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

తనకల్లు, నవంబర్ 9, ప్రభాతవార్త:

తనకల్లు మండలం, కోటపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని 99వ రోజు మరాలపల్లి,నడిమి తండా, ఏనుగుగుండు తండా, గుట్టమీద తాండా, దేవళం తండా, రామప్పకుంట తండా, సిజి ప్రాజెక్ట్ గ్రామాల నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడపకు గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు పూలమాలలతో సన్మానించి మంగళహారతులతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడపకు సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ విడతలవారిగా నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల గురించి అడిగి తెసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుండి అందవలసిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్య లను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరిం చదగ్గ సమస్యలను పరిష్కరించి, పరిష్కారం కానటువంటి సమ్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన కొన్ని సమస్యలు పొజీషన్ సర్టిఫికెట్స్ కావాలని ఎమ్మెల్యేను కోరగా అవసరమైన వారికి పొజీషన్ సర్టిఫికెట్స్ పంపిణీ చేయాలని విఆర్ఓను ఆదేశించారు. గుట్టమీద తండా నందు గ్రామానికి మంచినీటి పరఫరా చేయుటకు విధ్యుత్ లైన్ వేయించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులతో మాట్లాడి విధ్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మోటార్ కనెక్షన్ ఇచ్చి గ్రామానికి నీటి సరఫరా చేయాలని సెక్రటరీని ఆదేశించారు. దేవళం తండాలో ప్రజలు నడవడానికి దారికి అడ్డం వేశారని మాకు దారి ఇప్పించండి అని ఎమ్మెల్యే ను కోరగా తహసిల్దార్‌తో మాట్లాడి సర్వేయర్‌తో సర్వే చేయించి దారి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిమెంట్ కాంక్రీట్ రోడ్లను వేయించాలని ఎమ్మెల్యే ను అడగగా అవసరమైన చోట రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేట్ సిద్దం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తగా జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు కోటపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆర్థిక స్వాబలంభన

సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

సాధించాలన్న ఉద్దేశ్యంలో 33 సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలకు మంచి చేసే కార్యక్రమం చేపట్టాం న్నారు. నిబంధనలకు లోబడి అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు 98.55 శాతం పథకాలను గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వార, వాలంటీర్ ద్వారా, ప్రజల ఇంటి వద్దకే చేరవేశారన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ ప్రజా నాయకు డిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా పాలనను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పూల నరసింహులు, తహసిల్దార్ మధునాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఆనందయ్య, వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఎస్ఎండి ఇస్మా యిల్, మండల కన్వీనర్ మదుసూధన్‌రెడ్డి, సర్పంచ్ మునేనాయక్, ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, సర్పం చ్‌లు సురేష్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, ఎంపిటిసి శ్రీని వాసులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్‌దేశాయ్, హేమ శేఖర్‌రెడ్డి, యువ నాయకులు రాజునాయక్, రమేష్‌నా యక్, నారాయణ నాయక్, చిదానందరెడ్డి, నీలకంఠరెడ్డి, పవన్‌కుమార్‌గౌడ్, దాదెప్ప, రమణనాయక్, సోమునాయక్, వెంకటేష్‌నాయక్, సిద్దారెడ్డి, వెంకటేష్, నారాయణరెడ్డి, బాబాఫక్రుద్దీన్, రహంతుల్లా, అయూబ్, ఎంపిడిఓ నరసింహులు, మండల అధికారులు, సోషల్‌మీడియా సోధరులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తాగునీటి లీకేజీలపై దృష్టి సారించండి

- నగర మేయర్ వసీం

పైప్‌లైన్లను పరిశీలిస్తున్న మేయర్ వసీం

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

నగరంలో త్రాగునీటి పైప్‌లైన్‌ల లీకేజీలపై దృష్టి సారించాలని అధికారులకు నగర మేయర్ మహ్మద్ వసీం ఆదేశించారు. నగరంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ ఎదుట తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవుతండటంతో బుధవారం నగర మేయర్ మహ్మద్ వసీం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. తక్షణమే లీకేజీని అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు. నగరంలో ఎక్కడ తాగునీటి పైప్‌లైన్‌లీకేజీ వల్ల త్రాగునీరు వృథా కాకుండా చూడాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఎక్కడన్నా లీకేజీలు గుర్తిస్తే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. మేయర్ వెంట కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నేతలు రాజా తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- కమిషనర్ భాగ్యలక్ష్మి

కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్న కమిషనర్ భాగ్యలక్ష్మి

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

హౌసింగ్ లే ఔట్‌లలో ఇళ్లనిర్మాణాలు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు కమిషనర్ భాగ్యలక్ష్మి ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఆలమూరు, పండమేరు (టిడ్కో హౌసెస్) లేఔట్‌లను డిప్యూటీ కమిషనర్ సావిత్రి, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారుల, వారు అమెనిటీస్ కార్యదర్శులు, కాంట్రా క్టర్‌లతో కలిసి పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. లే ఔట్లలో లబ్దిదా రుల ఇళ్లను నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ తప్పనిసరిగా ప్రతిరజు నిర్ధేశిత లక్ష్యానికి తగిన విధంగా పనులు చేయాలని ఆదేశించారు. అంతకు మునుపు నగరంలో పాతూరు, పలు వార్డులలో పర్యటిస్తూ పారిశుధ్యాన్ని పర్యవేక్షిం చారు. పారిశుద్ధ్య పర్యవేక్షణతోపాటు డంపింగ్ యార్డులోని చెత్త నిర్వహణ పనులను నగర పాలక ఆరోగ్య అధికారి గంగాధర్‌రెడ్డి, ఇంజినీర్లతో పరిశీలించారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజాయుధం

- పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తిక్

పెనుకొండ,

నవంబర్ 9 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తిక్ పేర్కొన్నారు. బుధవారం పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు ప్రాధాన్యత యువత బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు ద్వారా యువతీ యువకులు మంచి నాయకుడిని ఎన్నుకుని ఆదర్శ పాలనకి శ్రీకారం చుట్టాలన్నారు. యువతి, యువకులు ఉత్తమ పాలనా వ్యవస్థకు పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని వారివారి గ్రామాల్లో ప్రజలందరిలో ఓటు యొక్కప్రాధాన్యత గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నీలం రమేష్‌రెడ్డి తహశీల్దారు డి.స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్, యస్. వంశీకృష్ణ, భార్గవ్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ జి.అశ్వర్థ నారాయణ, నోడల్ ఆఫీసర్ ఎస్.రంగనాయకులు, వైస్ ప్రిన్సిపాల్ కె.జయప్ప అధ్యా పకులు హరిష్‌బాబు, శ్రీదేవి, ప్రతాప్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఓబు లేసు, స్టూడెంట్స్ అంబాసిడర్స్ నరేంద్ర, వైయస్ శ్రావణి, అధ్యాపకులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

హాజరైన విద్యార్థులు

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ ఓటరు నమోదు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించండి

- కమిషనర్ భాగ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ వారి ఉత్తర్వులు నెం.37/ఎస్సి/2022/ఈఆర్ఎస్ తేది 17/07/2022 అనుసరించి ఎలేక్టర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తేది 07/11/2022న ముగిసినందున బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓ), సూపర్‌వైజర్లతో బుధవారం కమిషనర్ భాగ్యలక్ష్మి నగర పాలక సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి ఎన్నికల కమిషన్‌నిబంధనల మేరకు అర్హులకు మాత్రమే ఓటు హక్కు కల్పిస్తూ ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈసందర్భంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మధ్యాహ్నం నగర పాలక సంస్థ అన్ని విభాగాల సూపరింటెండెంట్స్, క్లర్కులతో కమిషనర్ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. కమిషనర్ భాగ్యలక్ష్మి అన్ని విభాగాల సూపరింటెండెంట్స్, క్లర్కులతో ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పని చేయాలని తెలిపారు. వచ్చిన స్పందన అర్జీలు, కోర్టు కేసులు, ఆర్‌టిఐ యాక్టుపైన వచ్చినఫిర్యాదుల వివరాలను ప్రతి క్లర్క్ ద్వారా ఆరాతీశారు. వచ్చిన ఫిర్యాదులను, పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనరన్ జి.రమణారెడ్డి, ఇన్‌చార్జ్ మేనేజర్ విజయకుమార్ అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, క్లర్కులు పాల్గొన్నారు.

కొంకల్లు పంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

గుడిబండ, నవంబర్ 9 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామ పంచాయితీలోని మేకల గట్ట, పూజారిపల్లి, ఎస్ఎస్‌గుండ్ల, యస్.రాయాపురంగ్రామాలలో గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. అదే విధంగా కులమతాలకు అతీతంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అంతుదున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, ఎంపిడిఓ రామారావు, తహశ్శల్దారు మహబూబ్ పీరా, ఏఓ నారాయణప్ప, సర్పంచు కవిత ఓబన్న, వైస్ సర్పంచు సోమశేఖర్, ఎంపిటిసి రత్నమ్మ, బిసి సెల్ అధ్యక్షులు అధ్యక్షులు పాండు, డీలర్లు చిత్తనగిరియప్ప, శివలింగప్ప, చిక్కిరప్ప, ఫీల్డ్ అసిస్టెట్లు ఈరన్న, భూతరాజు, వైకాపా నాయకులు శివకుమార్, రంగస్వామి, రమేస్, చంద్రప్ప, హులిరాజు, రాజ్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ప్రజాయుధం

- పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తిక్

జానపద కళాకారులచే బ్యాంక్ సేవలు

- అర్హులైన రైతులకు తక్కువ వడ్డీ రుణాలు ఇస్తాం - ఎడిసిసి బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మీ

నల్లచెరువు,

నవంబర్ 9, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సహ కార సంఘం కార్యాలయం నం దు బుధవారం సహకార సం ఘం అధ్యక్షులు జయచం ద్రారె డ్డి రైతులకు బ్యాంక్‌లు అంది ంచే సేవలు, కార్యక్ర మాలపై జానపద కళాబృందం వారిచే గానాలతో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి తనకల్లు ఏడిసిసి బ్యాంక్ మేనే జర్ మహాలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎడిసిసి బ్యాంక్ ద్వారా రైతులకు ఎనలేని సేవలు అందిస్తోందని, రైతులు అకౌంట్ చేసుకుంటే డెబిట్‌కార్డు, ఏటియం కార్డు, మెసెజ్ ఆధార్‌లింక్, తదితర సేవలు చాలా రకాలుగా ఉపయోగాలు ఉన్నాయని, మా బ్యాంక్‌తో పోల్చిఇతే తక్కువ ఇంట్రెస్ట్ లోనుకు తక్కువ వడ్డీ ఖాతాధారుడు డిపాజిట్ చేస్తే వడ్డీ ఎక్కువ వస్తుందని, దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలని, ట్రాక్టర్‌లోన్, కమర్షియల్‌లోన్స్, బ్యాంక్‌లో అన్ని వెసులుబాటు కల్పిస్తామని,అన్ని విధాలు గా బ్యాంక్ ద్వారా ప్రజలకు అందుబాటులో కలి ప్పిస్తామని రైతులకు సూచిం చారు. అనంతరం సహకారం సంఘం అధ్యక్షులు జయచంద్రరెడ్డి, మాట్లాడుతూ తక్కువ వడ్డీ పంట రుణాలు ఇవ్వడం జరుగుతుందని, రైతులకు ఎనలేని సేవలు చేయడం మిగతా బ్యాంక్‌లతో పోల్చితే తక్కువ వడ్డీకి ఇవ్వడం జరుగుతుందని, అన్ని బ్యాంక్‌లలో రైతులపై ప్రోసెసింగ్ ఫీజ్‌లు అవి ఇవి అని రైతులపై భారం వేస్తుంటారని, మన జిల్లాలో రుణ విస్తరణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, రైతులు సద్వినియోగం చేసు కోవాలని ఇప్పుడిడే రైతాంగం సహకార బ్యాంక్‌పై ముగ్గు చూపుతున్నారని, రైతుల పట్ల సహకార బ్యాంక్ అందించిన సేవలు అమోఘమైనవన్నారు. ముఖ్యంగా ఒకప్పుడు బ్యాంక్ ద్వారా రైతులకు రూ. 10వేల నుండి రూ. 15వేల వరకు అందించే వారని, జిల్లాచైర్మెన్ ఏడిసిసి బ్యాంక్ సిబ్బంది రైతులకు సహకరిస్తారన్నారు. ఒకప్పుడు రూ. 8కోట్లు ఉండేదని, ఇప్పుడు రూ. 16కోట్లకు పెంచడం జరిగిందని రుణాన్ని హెచ్చించిందని, ఎకరానికి రూ. 39వేలు చొప్పున రైతులకు లోన్లు ఇవ్వడం జరిగిందని, అందులో ఎటు వంటి సందేహం లేదు. సహకార బ్యాంక్‌తో పాటు మిగతా బ్యాంక్‌లు కూ డా పోటీ పడుతున్నాయని అందులో బగాంగా బ్యాం క్‌కు చేయూత రైతులు ఇవ్వాలన్నారు. డిపాజిట్ రూపంలో బ్యాంక్‌లో పంట పొలం వచ్చినప్పుడు వచ్చిన ఆదాయాన్ని ఎంతో కొంత బా ్యంక్‌లో డిపాజి ట్ చేయాలని, విలువ పెరుగుతుందని, రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆది మూర్తి, సహకార సంఘం సిబ్బంది శ్రీనివాసులు, వెంకటరమణ, లక్ష్మీపతి నాయుడు, సర్పంచ్ భర్త రమణారెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, రైతులు బిటి నాగేంద్ర,జానపద కళాబృందం అధ్యక్షులు నరసింహులు,సింగర్ జయపాల్, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడిసిసి బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మీ

ప్రజలతో స్నేహభావంతో మెలగాలి

- అక్రమ రవాణాపై నిఘా - పోలీస్ స్టేషన్ తనిఖీలో అనంతపురం రేంజ్ డీఐజీ రవిప్రకాష్

నల్లమాడ నవంబర్ 09 ప్రభాతవార్త,

ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఏదైనా సమస్యపై ప్రజలు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కొచ్చే వారి పట్ల పోలీసులు స్నేహభావంతో మెలగాలని, తద్వార ప్రజలకు మరింత చేరువ కావాలని అనంతపురం రెంజ్ డీఐజీ ఎం రవిప్రకాష్ పోలీస్ సిబ్బందికి సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహులదేవ్ సింగ్‌తో కలిసి బుధవారం డీఐజీ నల్లమాడ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. మొదట విలేకర్ల సమావేశంలో డీఐజీ మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా నల్లమాడ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీకి విచ్చేసినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన సర్కిల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఏయే కేసులుఎన్ని నమోదయ్యాయి.వాటి పరిష్కారానికి స్థానిక పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తనిఖీల్లో సమీక్షిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కేసుల నమోదులో గుంటూరు జిల్లా మొదటిస్థానంలో ఉండగా సత్యసాయి జిల్లా రెండవ స్థానంలో ఉందని, ఈ జిల్లాలో 13వేల కేసులు నమోదు కాగా వాటిలో 5,800సారా, మద్యం అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు ఉన్నాయన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టిసారించి ఈ నెలాఖరులోపు ఇలాంటి కేసులను జీరో శాతానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. భూ సమస్యలకు సంబంధించి సివిల్ కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకోరాదని, నిబంధనలు అతిక్రమించి ఎవరైనా జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని డీఐజీ రవిప్రకాష్ హెచ్చరించారు. కర్నాటక మద్యం, చౌక దాన్యపు బియ్యం, గ్రానైట్ అక్రమ రవాణాపై నిఘా ఉధృతం చేస్తామని,పాల్పడేవారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని తెలిపారు. సచివాలయ పోలీసుల సమన్వయంతో గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలు, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, ఫోక్సో నేరాలపై అవగా హన కల్పించాలని డీఐజీ పోలీస్ ఇబ్బందికి హితవు పలికారు. ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా కొనసాగించాలని, సమస్యాత్మక గ్రామాల్లో ఎస్సైలు పల్లె నిద్ర చేపట్టి ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ అసాంఘిక కార్యాకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వైఎస్సార్ కూడలీలో నిర్మాణ దశలో ఆగిపోయిన సర్కిల్ కార్యాలయాన్ని డీఐజీ పరిశీలించి భవన నిర్మాణం పూర్తికి కృషి చేస్తామన్నారు.

డీఐజీకి స్వాగతం పలుకుతున్న ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్

రికార్డులను తనికీ చేస్తున్న డీఐజీ రవిప్రకాష్

రికార్డుల తనిఖీ ; అనంతపురం రేంజ్ డీఐజీ రవిప్రకాష్ పోలీస్ స్టేషన్ నిర్వహన, సిబ్బంది పనితీరు,కేసుల దర్యాప్తు, కేసు డైరీ తదితర రికార్డులను పరిశీలించారు. తొలుత పోలీసులు డీఐజీ, ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఇన్‌చార్జ్ డీఎస్పీ భవ్యకిశోర్, సిఐ నిరంజన్‌రెడ్డి, నల్లమాడ, ఓడీసీ, అమడగూరు ఎస్సైలు వలీబాషా, గోపీ, వెంకట నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇంటిపట్టాలు, ఇళ్ళు మంజూరు చేయండి

- నాడు-నేడు పనులపై అలసత్వం వద్దు - జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 09, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి నిరుపేదకు ఇంటిపట్టా, ఇళ్ళు మంజూరు చేయాలని ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హత గల వారికి తప్పనిసరిగా 90 రోజులలో ఇంటిపట్టాలు మంజూరు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆయన డిఆర్ఓ కొండయ్యతో పాటు, పెనుకొండ సబ్ కలెక్టర్, ఆర్‌డి ఓలు, మండల తహశీల్దార్లు, గృహనిర్మాణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటి పట్టా అందుకున్న ఏ ఒక్క లబ్ధిదారుడి పట్టా రద్దు కాకూడదని, 90 రోజుల్లో పట్టాలు అందిం చాలన్నారు. సరిపడ స్థలాల గుర్తింపు పూర్తి కావాలని, పట్టాలు అందుకొని ఎవరైనా మరణించి ఉంటే వారి కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడవగ డపకు కార్యక్రమంలో పట్టాలు ఇచ్చి జియో ట్యాగింగ్ జరగలేదని, స్థలం చూపలేదని ఏ ఒక్కరూ అడగకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. ధర్మవరం, కదిరి, హిందూపురం మడకశిర మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారులకు కేటాయించిన లే ఔట్లలో ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రతి లే ఔట్‌లో రోజుకు కనీసం 50 గృహాల స్టేజ్ కన్వర్షన్లు జరగాలన్నారు. లబ్ధిదారుల జియో ట్యాగింగ్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని, ఇప్పటికే కేటాయించిన ఇళ్ళ పట్టాలలో ఇళ్ళ నిర్మాణానికి వీలు పడని ప్రదేశం ఉంటే మార్పులు పూర్తి అయ్యాయని తెలిపారు. వివిధ మండలాల్లో ఇంకా హౌసింగ్ కోసం ఏమైనా స్థలం అవసరమా? వంటి